# ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ సాక్షిగా
# సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. అన్నీ రాష్ట్రాల కంటే ముందే వర్గీకరణను తామే అమలు చేస్తామని మరోసారి సీఎం ప్రకటించారు. వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశామని, ఆ కమిషన్ తాజాగా రిపోర్టు ఇచ్చిందని ఆయన చెప్పారు. ఆ కమిషన్ కూడా ఎస్సీ వర్గీకరణ చేయాలనే సిఫార్సు చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు తాము కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణలో ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను ఏకసభ్య కమిషన్ గుర్తించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వారిని మూడు గ్రూపులుగా వర్గీకరించా లని కమిషన్ సిఫార్సు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎస్సీలను గ్రూప్ 1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సూచించిందని, మొత్తం 15 శాతం రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రూప్-1లో 15 ఉప కులాలకు ఒక శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పినట్లు సీఎం పేర్కొన్నారు. ఆ 15 ఉపకులాల జనాభా 3.288 శాతంగా ఉందని ఆయన వెల్లడించారు. గ్రూప్-2లోని 18 ఉప కులాలకు 9 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్ చెప్పిందని, ఆ 18 ఉప కులాల జనాభా 62.748గా ఉందని సీఎం తెలిపారు. గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసినట్లు సీఎం చెప్పారు. ఈ 26 ఎస్సీ ఉప కులాల జనాభా 33.963 శాతంగా ఉందని పేర్కొన్నారు.




నవభూమి

హైదరాబాద్

05 ఫిబ్రవరి,2025 బుధవారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in


## కౌన్సిల్‌లో సమగ్ర ఇంటింటి
# కుటుంబ సర్వే నివేదిక

### ❑ సభ్యుల ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమాధానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి-** షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాల రూపకల్పన చేయడానికి ప్రభుత్వం కుటుంబ సర్వే సమాచారాన్ని ఉపయోగిస్తుంది రాష్ట్రంలో మొత్తం బీసీల సంఖ్య 56. 33 శాతం అని సమగ్ర ఇంటింటి సర్వే ద్వారా తేలింది. ఈ సంఖ్యల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, బడ్జెట్లో కేటాయింపులకు సర్వే సమాచారాన్ని వినియోగిస్తాం సర్వే సమాచారం ఆధారంగా సమగ్రత, పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని ఈ సర్వే సూచిస్తుంది ఈ సర్వే సమాచారం ఆధారంగా రాబోయే రోజుల్లో చాలా చేయబోతున్నాం. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్ ఒక ఎక్సరే లాంటిది. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుంది రాష్ట్రంలో 3.56 లక్షల మంది సర్వేలో పాల్గొనలేదు ఇందులో కేసీఆర్, కేటీఆర్, హరీష్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వారు ఉన్నారు. వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం టిఆర్ఎస్ నాయకులు సమగ్ర కుటుంబ సర్వే పేరిట ఒకేరోజు ఆరు గంటల్లో సర్వే పూర్తి చేశామని తెలిపారు.

మీరు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఏం చేసుకున్నారో.. ఎవరికీ తెలియదు. మీరు అధికారం గా చేసి ఉంటే సభలో పెట్టలేదు బహిరంగంగా ప్రకటన చేయలేదు కాబట్టి అది అధికారిక డాక్యుమెంట్ ఎలా అవుతుంది రాష్ట్రంలో కులగణనపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సైంటిఫిక్ సర్వే జరగలేదు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిది. సర్వే ఆధారంగా రాష్ట్ర వనరులు సంపదను అభివృద్ధికి కావలసిన విధంగా వినియోగిస్తాం. రాజకీయ, విద్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన వారిని గుర్తించి ఆ వర్గాల ప్రగతికి వినియోగిస్తాం. బలహీన వర్గాలకు మేలు జరగాలన్న ఆలోచన ఉండదు కాబట్టి టిఆర్ఎస్ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే పై నమ్మకం ఉండదు 4 ఫిబ్రవరి 20 24న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 16 ఫిబ్రవరి 20 24న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం జరిగింది 10 అక్టోబర్ 24న సర్వే కోసం జీవో విడుదల చేశారు సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 24 న కమిటీ ఏర్పాటు జరిగింది వివిధ ప్రజా సంఘాలు సామాజికవేత్తలు మేధావులు ఇతర భాగస్వాములు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని సర్వే షెడ్యూల్ను రూపొందించాం. హౌస్ లిస్టింగ్ షెడ్యూల్, సర్వే షెడ్యూల్, ఎన్ని మరేటర్లకు మార్గదర్శకాలు జారీ చేశాం. సర్వే ఫారం లో మొత్తం 57 ప్రశ్నలు ఉండగా అదనపు, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 క్షేత్రస్థాయిలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించబడింది

రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశారుప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్ కి ఒక ఎన్ యు మారేటర్ ను మరియు ప్రతి పదిమంది ఎన్ని మరేటర్లను పర్యవేక్షించడానికి ఒక సూపర్వైజర్ ను నియమించారు తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1, 03, 889 ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లను నియమించడం జరిగింది 6 నవంబర్ 20 24న హౌస్ లిస్టింగ్ ప్రారంభమైంది 6 నవంబర్ నుంచి 8 నవంబర్ వరకు మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్. అసలైన సర్వే 9 నవంబర్ 24 నుంచి తెలంగాణ గవర్నర్ గారితో ప్రారంభమైంది. సర్వే మొత్తం 50 రోజుల్లో పూర్తయింది. సర్వే పూర్తయ్యే సమయానికి గ్రామీణ ప్రాంతంలో 66,99,62 నగర ప్రాంతంలో 45, 15, 532 కాగా మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య 1,12,15,1134

సర్వే నుంచి వచ్చిన ఫలితాలు రాష్ట్రంలో 3, 54, 77,554 మందిని సర్వే చేయడం జరిగింది. ఈ మొత్తంలో సామాజిక వర్గాల వారి సంఖ్య ఇలా ఉంది ఎస్సీలో 61,84,3119 ఉండగా ఇది మొత్తంలో 17.43 శాతం బిసి(ముస్లిం మైనారిటీలు మినహా) 1,64 ,09 ,179 ఉండగా ఇది మొత్తంలో 46.25% ముస్లిం మైనార్టీలలో మొత్తం 44, 57, 012 ఉండగా ఇది మొత్తంలో 12.56% గా ఉంది ముస్లిం మైనారిటీలలో బీసీలుగా 35, 76, 588 ఉండగా ఇది మొత్తంలో 10.08% గా ఉంది ముస్లిం మైనారిటీలలో ఓసీలు 8, 80,424 ఉండగా ఇది మొత్తంలో 2.48 శాతంగా ఉంది.

## ఎస్సీ వర్గీకరణకు
# బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు


### ❑ అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ప్రసంగం



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి-** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం చేసిన ప్రకటనను పూర్తిగా మద్దతు ఇస్తున్నామని, ప్రభుత్వం వర్గీరణ కోసం చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటామని తెలిపుతున్నాము కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ కోసం పోరాడితే.. మా ప్రభుత్వం ఏదో అడ్డుకున్నట్లు చిత్రీకరించే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేసిండు వర్గీకరణ కోసం గాంధీభవన్ వద్ద అమరులైన ఉద్యమకారులకు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ గుర్తించి ఆర్థిక సహాయం అందించారు కానీ ప్రభుత్వం 2014, 29 నవంబర్లో దీక్ష దివాస్ సందర్భంగా అప్పటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తీర్మానంని వర్గీకరణ కోసం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి అయినా వర్గీకరణ కోసం చట్టం చేయాలని ఆనాడు ఇదే శాసనసభలో తీర్మానం చేసాము కేవలం తీర్మానం చేసి చేతులు దులుపుపోకుండా తీర్మాన కాపీని నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వయంగా వెళ్లి అందించడం జరిగింది సామాజిక స్వేచ్ఛ లభించకుండా.. చట్టం ద్వారా లభించే ఏ హక్కు అయినా నిరర్థకమన్న అంబేద్కర్ స్ఫూర్తితో బోధించు సమీకరించి పోరాడు అన్న ఆయన నినాదంతో మా పార్టీ ముందుకు పోయింది ఇదే స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమాన్ని నిర్వహించింది వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో దేశంలోని ప్రముఖ న్యాయనిపుణులను పెట్టి కేసు వాదించడం జరిగింది జస్టిస్ షమీం అక్తర్ నివేదికలో రెండు ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి సామాజికంగా ఆర్థికంగా, విద్యాపరంగా అవకాశాలు ఉండాలని చెప్పింది మా ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో దళిత పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు మా ప్రభుత్వం ప్రయత్నం చేసింది అనాడు దళిత పారిశ్రామికవేత్త అయిన వినోద్ కాంబ్లి చెప్పిన ఫైట్ ద కాస్ట్ విత్ కాపిటల్ అన్న స్ఫూర్తితో ఆర్థికంగా దళిత పరిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు ప్రయత్నం చేసింది ఈ కమిషన్ సిఫార్సులను దృష్టిలో ఉంచుకొని చేవెళ్లలో కాంగ్రెస్ ఇచ్చిన దళిత గిరిజన డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల మేరకు 12 లక్షల దళిత బందును ఇవ్వాలి రానున్న రాష్ట్ర బడ్జెట్లో ఇందుకు భారీగా నిధులు కేటాయించాలి రాష్ట్ర ప్రభుత్వం 18 శాతం దళితులకు 12 శాతం గిరిజనులకు ప్రభుత్వ కాంట్రాక్టు ప్రొక్యూర్ మెంట్ లో రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే అమలు చేయాలి రాష్ట్రప్రభుత్వం పార్టీ తరపున గత ఎన్నికల ముందు వచ్చిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి లిబలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహానికి నిరసనగా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన బిఅర్ఎస్‌లి బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహానికి నిరసనగా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు తెలిపిన కెటిఅర్ బీసీల సంఖ్యను ఐదు శాతం తగ్గించి బీసీల గొంతు కోసిన ప్రభుత్వ కుట్రను నిరసనగా వాకౌట్ చేస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం బీసీ జనాభాను తగ్గించిన తీరును రాష్ట్రంలోని బలహీన వర్గాలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

వారి వాదనను, భాదను అసెంబ్లీలో తెలుపుదామంటే ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదు బలహీన వర్గాల అంశానికి సంబంధించి బలహీన వర్గాల వాదనను అసెంబ్లీలో వినిపించేందుకు అవకాశం ఇవ్వలేదు బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన దగాను మోసాన్ని%౫% గొంతు కోసిన తీరును నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

# భారీ అగ్నిప్రమాదం





**హైదరాబాద్, నవభూమి -** చర్లపల్లి పారిశ్రామికవాడ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సుగుణ రసాయన పరిశ్రమ లో మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలోని కెమికల్ బ్యారెల్స్ ఒక్కొక్కటిగా పేలిపోతుండడంతో ప్రమాద తీవ్రత మరింత పెరుగుతోంది. భారీ పేలుళ్లతో మంటలు ఎగసిపడుతూ దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం వ్యాప్తిస్తోంది. ఫ్యాక్టరీ పక్కనే రహదారి ఉండడంతో పేలుళ్ల ధాటికి ప్రయాణికులు పరుగులు తీశారు. స్థానికులు సైతం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పే పయత్నాలు ముమ్మరం చేశారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## ఘనంగా యాదవ రెడ్డి వర్ధంతి

### మద్ది కరుణాకర్ రెడ్డి హాజరు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈరోజు కురుమేడు గొల్లపల్లి గ్రామంలో దిండి యాదవ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్ ముదిరాజ్ వారి కుమారులు దిండి చంద్ర ప్రకాశ్ రెడ్డి దిండి శ్రీనాథ్ రెడ్డి స్నేహితులు వెంకట్ చారి శ్రీకాంత్ రెడ్డి రామకృష్ణ గౌడ్ పల్లెలు నరసింహారెడ్డి పల్లెల శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ మొదలగు వారు పాల్గొనడం జరిగింది


## శాసన సభలో బిఆర్ఎస్ విప్ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 4:(నవ భూమి ప్రతినిధి)** తెలంగాణ. శాసనసభలో బీఆర్ఎస్ పార్టీ విప్‌గా తనను ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధినేత కేసీఆర్ కి, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ బాధ్యతను పూర్తి నిబద్ధతతో, పార్టీ ఆదేశాలను పాటిస్తూ, శాసనసభలో పార్టీ ప్రతిష్టను మరింత పెంచేలా పని చేస్తాను అని పేర్కొన్నారు. అలాగే, పార్టీ నాయకత్వం తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని, పార్టీ అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షల నెరవేర్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 54వ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న :మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్-ఫిబ్రవరి 4:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని జగద్గిరిగుట్ట లో మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి 54వ బ్రహ్మోత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారుఈ సందర్భంగా ఆలయాకమిటీ సభ్యులు,భక్తులు అధిక మొత్తంలో పాల్గొన్నారు



# పేద,మధ్యతరగతి, రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర బడ్జెట్

- హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 04 , నవభూమి ప్రతినిధి-** కేంద్ర బడ్జెట్ 2025-2026 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదు, ఇది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దర్శనీకత, స్వావలంబన, వృద్ధి మరియు శ్రేయస్సు తో కూడిన వికసిత్ భారత్ కు ఒక రూట్ మ్యాప్ అని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. పేద మధ్య తరగతి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కుగాను హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాన్ని శ్రీను గారి ఆధ్వర్యంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి మరియు ఆర్థిక మంత్రివర్యులు నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది.

కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు, సాధికారత, కల్పించడం నుంచి స్టార్ట్ ప్ లకు ప్రోత్సహించడం వరకు మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడుదారులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని, వారి కలను ఆకారం చేసే దిశగా రూపొందించబడిందని, బడ్జెట్ లోనే కాకుండా బడ్జెట్ బయట కూడా సంక్షేమానికి పెద్దపీట వేయడం, పదేళ్లుగా అనేక కొత్త పథకాలను తీసుకొచ్చి నిధులు కేటాయింపులను పెంచుతూ , సామాన్య ప్రజల జీవన ప్రమాణలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, 2047 నాటికి దేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు తెలపడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గత పది ఏళ్లుగా . 2014 లో వ్యక్తిగత ఆదాయపు పన్ను రూ. 2 లక్షల ఉండగా ఇప్పుడు దాన్ని రూ. 12 లక్షలకు పెంచడం. 2,500 కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారి నిర్మాణం. మరో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణ పనులు సాగుతున్నాయి. కేంద్రం నిధులతో 340 కిలోమీటర్ల రీజినల్ రింగ్ రోడ్ పూర్తి చేయడం. 40 రైల్వే స్టేషన్లు ఆధురీకరణ ( సికింద్రాబాద్, హైదరాబాద్,కాచిగూడ సహ...) మెదక్ సిద్దిపేట లాంటి ప్రాంతాలకు తొలిసారిగా రైలు సేవలు. నిజాంబాద్ జిల్లాకు జాతీయ పసుపు బోర్డు ప్రారంభించడం. బీబీనగర్ ఎయిమ్స్ నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. సనత్ నగర్ లో ఈ ఎస్ ఐ సి మెడికల్ కళాశాల ఆస్పత్రి నిర్మాణం.

ఐఐటి హైదరాబాద్ అభివృద్ధికి పత్రిక చర్యలు.

ఉస్మానియా యూనివర్సిటీ ఎస్సీ పాస్టర్ల నిర్మాణం.

భద్రాచలం అభివృద్ధికి(.42 కోట్లు).

ఎన్ టి సి పి ఆధ్వర్యంలో రామగుండంలో పవర్ ప్లాంట్ నిర్మాణం మరియు ఎన్నో మోడీ గ్యారెంటీ అంటే నెరవేర్చు గ్యారెంటీ...

తెలంగాణ అభివృద్ధికి నిత్యం కట్టుబడి ఉంటున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం

ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్ మహిళా అధ్యక్షురాలు పార్వతి ప్రధాన కార్యదర్శి గోవింద చారి నాయకులు వస్పరి వెంకటేష్ , జంజ్య నాయక్ గారు,సురేష్ శక్తి సింగ్ నర్సింహా గంగాని రాము బాలు, మొగులయ్య, సురేష్, శ్రీకాంత్, శ్రీధర్, జంగం ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు చారిత్రాత్మక నిర్ణయం

- బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహా రెడ్డి
- మధ్యతరగతి కుటుంబాలకు బడ్జెట్ భారీ ఊరట
- ప్రధాని మోడి చిత్రపటానికి బీజేపీ నేతల పాలాభిషేకం





**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 4 (నవభూమి ప్రతినిధి):** ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో రూ. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించడం వలన మధ్యతరగతి కుటుంబాలకి ఎంతగానో లాభం చేకూర్చుతుందని బీజేపీ తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి అన్నారు. ఈ మేరకు తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన బీజేపీ క్రమశిక్షణ సంఘం కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ తో కలిసి మాట్లాడుతూ రూ.12 లక్షలకు మించిన ఆదాయం ఉన్నవారికి శ్లాబులవారీగా పన్నులను నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. రూ.20లక్షల నుంచి రూ.24 లక్షల వరకు 25 శాతం పన్ను విధించడం వల్ల మధ్యతరగతి ఉద్యోగులకు భారీ ఊరట లభించిందని అన్నారు. అదే విధంగా కిసాన్ క్రెడిట్ కార్డ్ లిమిట్ రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలు పెంచడం, ఎలాంటి పూచీకత్తు లేకుండా రైతులకు రూ. లక్షలు ఇవ్వడం హర్షనీయమైన నిర్ణయం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎల్లవేళలా పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని మరో మారు రుజువైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు తూళ్ల నరసింహ గౌడ్, నాయకులు బచిగాళ్ల రమేష్, కొత్త రామ్ రెడ్డి, అర్జున్ గౌడ్, పలుసా శ్రవణ్, బాలకృష్ణ గౌడ్, బిక్షపతి, కొంతం బల్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, విశాల్, సూరి, కొమ్మం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం: మహాజన

**చేవెళ్ల, ఫిబ్రవరి 04 నవభూమి :**మాదిగ జర్నలిస్టుల ఐక్యతకై,వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాలయ్య మాదిగ అన్నారు. సోమవారం ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీ హైదరాబాద్ మహానగరం జరుపతలపెట్టి లక్ష డప్పులు- వేయ్యి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిపిఆర్ గార్డెన్ లో సన్నాహక సమావేశం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ బుచ్చన్న అధ్యక్షతన జర్నలిస్టుల సన్నాహక సమావేశానికి డప్పు రామస్వామి,లాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైనదని,మాదిగ జాతి భవిష్యత్తుకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో చేపట్టిన లక్ష డప్పులు 1000 గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనకు డప్పులతో తరలి రావాలని పిలుపునిచ్చారు న్నారు. జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఏ బి సి డి ల వర్గీకరణ కొరకు ఎంతోమంది అమర వీరులు తమ కుటుంబాలను తమ జీవితాలను లెక్కచేయకుండా, ఏబిసిడి వర్గీకరణ అయితే నా జాతి బాగుపడుతుందని వారి జీవితాలను త్యాగం చేసి అమరులయ్యారని తెలిపారు.

# గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో, క్యాన్సర్‌పై అవగాహన





**శామీర్‌పేట, ఫిబ్రవరి 04 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట శామీర్‌పేటలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో క్యాన్సర్ అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో కళాశాల వైద్యురాలు డాక్టర్ భాగ్యలక్ష్మి పోస్టర్ ప్రజెంటేషన్తో పాటు వివిధ రకాల క్యాన్సర్ను గురించి తెలియచేస్తూ వాటి యొక్క కారణాలు తెలిపారు. క్యాన్సర్ రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం, వచ్చినా ముందుగానే గుర్తించి సరైన రీతిలో వైద్యం ఎలా తీసుకోవాలి అనే దానిపై విద్యార్థినిలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. అదేవిధంగా పోస్టర్ ప్రజెంటేషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చారు. దీనితో ఆసక్తి అయినటువంటి కొంతమంది విద్యార్థినులు ముందుకు వచ్చి వారి యొక్క కుటుంబంలో జరిగిన క్యాన్సర్ విషయ అనుభవాలను అందరితో పంచుకున్నారు. ఈ సదస్సులో ప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ చేతన, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు

# కొలన్ హన్మంత్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన మెట్టుకానీగూడ ఆలయ కమిటీ సభ్యులు



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 129 డివిజన్ మెట్టుకానీగూడ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో మల్లికార్జున స్వామి జాతర జరుగుతున్నా సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని ముఖ్య అతిథులుగా పాల్గొనాలని ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు నగేష్, యాదయ్య, గోపాల్, అంజి, శ్రీను, శ్రీశైలం యాదవ్.

# మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం

**హైదరాబాద్, ఫిబ్రవరి 04 , నవభూమి ప్రతినిధి-** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 7142 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 175, విద్యుత్ శాఖ కు సంబంధించి 135, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 46, ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 01, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 4860 దరఖాస్తులు వచ్చాయి, పౌర సరఫరాల శాఖ కు సంబంధించి 1861 (రేషన్ కార్డులు) దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 64 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

# రోడ్డు మార్జిన్స్ ధ్వంసమై తరచూ రోడ్డు ప్రమాదాలు

- అరికట్టే పనిలో థర్డ్ బెటాలియన్ సైనికుల శ్రమదానం





**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 (నవభూమి ప్రతినిధి):** ఇటీవల రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇబ్రహీంపట్నం నుండి నాగన్ పల్లి వెళ్లే సింగిల్ రోడ్డు ఇరువైపులా కోతకు గురై గుంతలు ఏర్పడి వచ్చిపోయే వాహనాలు అదుపు తప్పుతున్నాయి. ఈ ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోతుండగా, ఎందరో జీవితాంతం వైకల్యంతో బతకాల్సి వస్తోంది. అతి వేగాన్ని అదుపు చేయలేక, సూచికల బోర్డులను పాటించక, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం వంటి కారణాల వల్ల విద్యార్థులు, వ్యాపారస్తులు, రైతులు ప్రయాణించే క్రమంలో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ఈ పరిస్థితులను గమనించిన థర్డ్ బెటాలియన్ పోలీసు బలగాల సిబ్బందితో రోడ్డుకు ఇరువైపులా గుంతలను మట్టితో నింపి, రోడ్డుకు అడ్డుగా వస్తున్న చెట్లను నరికి వేసి తాత్కాలిక మరమత్తులతో శ్రమదానం నిర్వహించారు. ఇబ్రహీంపట్నం నుండి ఈ రహదారితో చాలా గ్రామాలకు లింకు రోడ్లు ఉన్నాయని, జరుగుతున్న ప్రమాదాలను పరిగణలోకి తీసుకుని సంబంధిత అధికారులు రోడ్డు విస్తరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో థర్డ్ బెటాలియన్ కమాండెంట్ సయ్యద్ జమీల్ పాషా, అదనపు కమాండెంట్ శ్రీనివాస్,అసిస్టెంట్ కమాండెంట్ సోమని, ఆర్ఐఎస్ సంజీవరెడ్డి, వెంకటరమణ, మహేష్ తదితర పోలీస్ బలగాల సిబ్బంది పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చారిత్రాత్మక విజయం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్
- గాంధీభవన్ వద్ద సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు





**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 4 (నవభూమి ప్రతినిధి):** ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమండలి, శాసనసభలో ఆమోదం చారిత్రాత్మక విజయం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనమండలి, శాసనసభలో ఆమోదం పొందడంతో పీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన గాంధీభవన్ లో నిర్వహించిన సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని మరోసారి రుజువైందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంతోపాటు ఎస్సీల చిరకాల స్వప్నం రిజర్వేషన్ల కోసం సబ్ కమిటీ ఏర్పాటుతోపాటు ఆమోదం తెలపడం శుభ పరిణామం అన్నారు. న్యాయ సాంకేతిక సమస్యలు రాకుండా వర్గీకరణకు ఆమోదం తెలపడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనతే అని అన్నారు. వర్గీకరణతో ఎస్సీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. గాంధీభవన్ వద్ద సంబరాల్లో రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ఓబీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం, ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, రంగారెడ్డి జిల్లా ఓబీసీ అధ్యక్షులు సుజిత్ గౌడ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి

- కేవలం ప్రకటనల వల్ల ఉపయోగం లేదు
- అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ?
- శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి-** హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కులగణనపై మంగళవారం నాడు శాసనమండలిలో జరిగిన చర్చలో ఎమ్మెల్సీ కవిత పాల్గొని మాట్లాడారు. కులగణన విషయంలో తదుపరి కార్యాచరణను ప్రభుత్వం ప్రకటిస్తుందని అందరూ భావించారని, కానీ రెండు రోజుల క్రితం కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలనే ప్రకటన రూపంలో కౌన్సిల్లో చెప్పడం ద్వారా ఉపయోగమేమిటో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు రిజర్వేషన్లను పెంచిన తర్వాత ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అన్నది ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలను, బీసీ ముస్లింల జనాభాను వేరు చేసి ప్రభుత్వం చెబుతుందని, ఇది కేవలం జనాభాను తక్కువ చేసి చూపించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తున్నారని అనుమానాలు కలుగుతున్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం ఒక నిర్దిష్టమైన కార్యాచరణను ప్రకటించాలని ప్రతిపాదించారు. ఇంతవరకు కచ్చితంగా డేటానే లేదని ప్రభుత్వం చెప్పడం సరికాదని సూచించారు. “2011 జనాభా లెక్కలు అందుబాటులో ఉన్నాయి. అంతర్జాతీయంగా, దేశీయంగా 10 సంవత్సరాలలో సగటున 13.5 శాతం జనాభా పెరుగుతుందన్నది అంచనా. ఆ లెక్కన ఇప్పుడు తెలంగాణ జనాభా 4 కోట్ల 18 లక్షలు ఉండాలి. ప్రభుత్వం చేపట్టిన సర్వేలో ఎస్సీ ఎస్టీ బీసీల జనాభా తగ్గినట్లు, ఓసీల జనాభా కనిపిస్తుంది. అన్ని వర్గాల జనాభా తగ్గి కేవలం ఒక వర్గం జనాభా ఎలా పెరుగుతుంది ?” అని ప్రశ్నించారు. తమ ఇళ్లకు సర్వే చేయడానికి ఎన్యుమరేటర్లు రాలేదని ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. కాబట్టి మరోసారి వారి వివరాలను సేకరించడానికి ప్రభుత్వం ఏం చర్యలు తీసుకుంటుందో చెప్పాలని డిమాండ్ చేశారు

## 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి: కమిషనర్ కృష్ణారెడ్డి



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** కొంపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ క్రిష్ణా రెడ్డి అన్ని విభాగాల అధికారులతో సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది . సమావేశం లో మొదటిగా ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ గురించి మాట్లాడుతూ సినిమా హాల్స్, ఫంక్షన్ హాల్స్, స్కూల్స్ కాలేజీలు కమర్షియల్ బిల్డింగ్స్ అన్ని ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్ చేయాలని ఆదేశించడం జరిగింది అలాగే ట్రేడ్ లైసెన్స్ 100% కలెక్షన్ చేయాలని లైసెన్స్ లేని వాటికి తప్పనిసరిగా లైసెన్స్ తీసుకునేలా చేయాలని ఆదేశించారు మున్సిపల్ పరిధిలో సింగల్ యూస్ ప్లాస్టిక్ ని పూర్తిగా నిషేధించాలని గార్బేజి వల్నేరేబుల్ పాయింట్స్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది . ఇంజనీరింగ్ సెక్షన్ విభాగానికి సంబందించి పెండింగ్‌లో ఉన్న పనులు అన్ని పూర్తి చేయాలని ఆదేశించడం జరిగింది

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా,ఫిబ్రవరి4,(నవభూమి న్యూస్):** మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం బ్రహ్మోత్సవాలలో భాగంగా వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో పట్టు వస్త్రాలు సమర్పించిన స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వారిని దర్శించుకున్న జనసేన శ్రేణులు

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని 126వ డివిజన్ జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి 54వ కళ్యాణ బ్రహ్మోత్సవం జాతరలో మూడవ రోజు అయిన ఈ రోజు స్థానిక నియోజకవర్గ ఇంచార్జ్ నందగిరి సతీష్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ శ్రీ నేమురి శంకర్ గౌడ్ కరీంనగర్ ఇంచార్జ్ ఆర్ కే సాగర్ , కూకట్పల్లి ఇంచార్జ్ ప్రేమ్ కుమార్, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి గ్రేటర్ నాయకులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతం దేవాలయ భూములు కబ్జాలకు గురవకుండా ఆ స్వామివారే చూసుకోవాలని,ప్రజలకు సుఖసంతోషాలు ఇవ్వాలని, రాజకీయాలలో వెనకబడిన కులాల వారు రానించాలని కోరుకున్నామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనశ్రేణులు సకలబత్తుల లక్ష్మీ, రమ్య, సంతోషి, జీవన్, రమేష్, దుర్గా ప్రసాద్, కిరణ్, శశి, మురళీ, పవన్, మూర్తి,రాము, స్వామి పాల్గొన్నారు



# సర్వే-2024 నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి** దేశంలో బలహీనవర్గాలకు సంబంధించి ఇప్పటి వరకు సహేతుకమైన సమాచారం లేదు దీంతో రిజర్వేషన్లు అమలు చేసే క్రమంలో ఇబ్బందులు తలెత్తుతున్న పరిస్థితి ఉంది 1931 తరువాత భారతదేశంలో ఇప్పటి వరకు బలహీన వర్గాల సంఖ్య ఎంతో తేల్చలేదు జనాభా లెక్కల్లోనూ బలహీనవర్గాల లెక్కలు పొందుపరచలేదు అందుకే భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ రాష్ట్రంలో కులగణన చేస్తామని మాట ఇచ్చారు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేశాం కులగణన ప్రక్రియను పూర్తి చేసి ఇవాళ నివేదికను సభలో ప్రవేశపెట్టాం ప్రతీ గ్రామంలో, తండాల్లో ఎన్యూమరేటర్లు పకడ్బందీగా వివరాలు సేకరించారు ప్రతీ 150 ఇండ్లను ఒక యూనిట్ గా గుర్తించి ఎన్యూమరేటర్లను కేటాయించి వివరాలు సేకరించాం 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజులు కష్టపడి ఈ నివేదికను రూపొందించారు రూ.160 కోట్లు ఖర్చుచేసి ఒక నిర్దిష్టమైన పకడ్బందీ నివేదిక రూపొందించాం పూర్తిస్థాయి చట్టబద్ధత కల్పించేందుకు కేబినెట్ ఆమోదం తరువాత సభలో ప్రవేశపెట్టాం 56 శాతం ఉన్న బీసీలకు సముచిత గౌరవం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం దేశానికి ఆదర్శంగా నిలిచేలా నివేదికను రూపొందించడానికి కృషి చేసిన అందరికీ అభినందనలు తెలియజేస్తున్నా









# అన్ని రంగాలకు పెద్దపీట వేస్తూ సాహసోపేతమైన బడ్జెట్‌ని ప్రవేశపెట్టారు

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్
- 12 లక్షల వరకు పన్ను మినహాయింపు చేయడం విప్లవాత్మకమైన నిర్ణయం
- మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 04, (నవభూమి ప్రతినిధి) :** దేశంలో ఉన్న అన్ని రంగాలకు పెద్దపీట వేస్తూ సాహసోపేతమైన బడ్జెట్ ని ప్రవేశపెట్టారని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ బిజెపి డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నరసింహ చారి అధ్యక్షతన మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్, జలకన్య సర్కిల్ జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి ఆయన పాలాభిషేకం చేశారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని అనడానికి ఈ బడ్జెట్ నిదర్శనం అన్నారు. 12 లక్షల వరకు పన్ను మినహాయింపు చేయడం విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుందన్నారు. పేద, మధ్యతరగతి, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, వ్యాపారులు, ఉద్యోగులు, విద్యార్థులు ప్రతి ఒక్కరికి కూడా అనుకూలమైన బడ్జెట్ అన్నారు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు సమున్నత స్థానాన్ని బడ్జెట్ లో కల్పించారు అన్నారు. దేశ ప్రగతియే బిజెపి లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉంది అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కేశవరావు, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ మనీ భూషణ్, బిజెపి నాయకులు కమలాకర్ రెడ్డి, రాజు, ఆర్కే చారి, విష్ణు, ఆంజనేయులు యాదవ్, జ్యోతి వెంకటస్వామి రెడ్డి, శైలేష్ తదితరులు పాల్గొన్నారు

## కాగిత రహిత కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం

**రామగిరి-నవభూమి:** సింగరేణి సంస్థలో వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రవేశపెట్టనున్న ఇ-ఆఫీస్ విధానంలో భాగంగా సంస్థ లోని వివిధ విభాగాల కార్యాలయాలలో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులకు అవగాహన కల్పించడం కోసం మంగళవారం జి.యం. కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించడమే కాకుండా, సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఇ-ఆఫీస్ విధానాన్ని రూపొందించారని అన్నారు. ఈ విధానం ద్వారా నోట్ ఫైళ్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక కార్యాలయం నుండి ఇంకో కార్యాలయానికి క్షణంలో పంపించడమే కాకుండా త్వరగా ఉన్నతాధికారుల ఆమోదం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఈ పద్ధతిలో అధికారులు నిర్వహించిన అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర కార్యకలాపాలు ఆన్లైన్లో భద్రంగా పొందుపరచబడతాయని తెలిపారు. ఈ విధానం ద్వారా కాగితాల వినియోగం చాలా వరకు తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని అన్నారు.

# రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

## కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆధ్వర్యంలో



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** హయత్ నగర్ మండల్ ఆఫీస్ ఆవరణలో ఉన్నటువంటి రేణుక ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 16వ తేదీన జరుగరున్న రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట ఆహ్వాన మహోత్సవ పత్రికను హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హయత్ నగర్ గ్రామ పెద్దలు కళ్లెం శంకర్ రెడ్డి , బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్ ఆలయ కమిటీ సభ్యులు ఎర్ర రవీందర్ , పారంద స్వామి , పిట్టల జంగం శ్రీధర్ , క్రిష్ణ సతీష్ రవి ,ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బహుదూర్ పల్లిలో ప్రభుత్వం భూమి భూ కబ్జాదారుల నుంచి రక్షించాలి










జ బహుదూర్ పల్లో సర్వేనేంబర్ 131లో ని ప్రభుత్వ భూమిని కబ్జా చేసే,వారిపై చర్యలు తీసుకోవాలి రెవెన్యూ అధికారులను అధికారులను బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం గండి మైసమ్మ దుండిగల్ ఎంఆర్ఓ మతిన్ ను కలిసి, బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు శ్యామ్ తో పాటు బిజెపి నాయకులు లింగం, మల్లేష్ తదితరులు కలిసి, భూ కబ్జాలపై ఫిర్యాదు చేశారు.బహుదూర్ పల్లిలో నీ ప్రభుత్వం స్థలంమైనా సర్వే నెంబర్ 131లోని 4ఎకరాల భూమిలో భూకబ్జా దారులు రేకులు షేడ్డులు, వేసి,,కోర్టు ఆర్డర్ ఉందనీ బోర్డు పాతి భూములను కబ్జా ,రూమ్ లను నిర్మిస్తు,. విక్రయిస్తు, సోమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. రెవెన్యూ తగిన చర్యలు తీసుకోనిభూ కబ్జాదారుల పై చర్యలు తీసుకొని ప్రభుత్వం భూమిని రక్షించాలనీ బిజెపి నాయకులు డిమాండ్ చేశారు.

# ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్‌ను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం బేగంపేట గ్రామ శివార్లో గత రెండు రోజులు క్రితం ఎస్ ఎస్ - 76/25 కేవీఏ ట్రాన్స్ పార్మర్ టాప్ కవర్ పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను ఎత్తుకేల్లినట్లు ట్రాన్స్ కో ఏఈ కే. మహేందర్ రెడ్డి తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో తెలంగాణకు తీరని అన్యాయం

- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- బండి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చేపట్టిన నిరసన కార్యక్రమం
- 8 మంది ఎంపీలను గెలిపిస్తే కృతజ్ఞత లేకుండా రాష్ట్రానికి మొండి చేయి చూపించారు
- రానున్న ప్రతి ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారు






**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 04, (నవభూమి ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకి జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపు మేరకు సోమవారం సాయంత్రం మూసాపేట చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించి కేంద్రానికి, బిజెపికి, నిర్మల సీతారామన్ కు వ్యతిరేకంగా ప్ల కార్డులు పట్టుకుని పెద్ద ఎత్తు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపిస్తే కనీస కృతజ్ఞత లేకుండా రాష్ట్రానికి మొండి చేయి చూపించారని ధ్వజమెత్తారు. బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం పెద్ద గుండు సున్నా ఇచ్చిందని, తెలంగాణ ప్రజలు కూడా రానున్న ప్రతి ఎన్నికల్లో బిజెపికి అంతే స్థాయిలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని తక్కువ అంచనా వేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నవభూమి దినపత్రిక క్యాలెండర్-2025 ఆవిష్కరించిన

## బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు

- ప్రజల సమస్యలపై నిరంతరం పరిష్కారంగా దిశగా పత్రికలు ముందడుగు వేయాలి



**దమ్మాయిగూడ, ఫిబ్రవరి 4,(నవభూమి న్యూస్):** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలిచేది నాలుగో స్తంభం జర్నలిస్టులు. సమస్యల పరిష్కారంగా దిశగా పత్రికలు ముందడుగు వేయాలి కోరారు.. కీసర మండల పరిధిలోని దమ్మాయిగూడ మున్సిపల్ లోని రాజీవ్ గృహకల్ప కాలనీ దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి, బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ సమక్షంలో మంగళవారం నవభూమి దినపత్రిక-2025 క్యాలెండర్ ను వారి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న సమస్యలపై ప్రజలకు వెన్నంటి ఉంటూ, ఎప్పటికప్పుడు ప్రజల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తూ, ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజల సమస్యలను వెలికితీస్తున్న నవభూమి దినపత్రికకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు. నవభూమి దినపత్రిక రాబోయే కాలంలో ప్రజల సమస్యలపై నిరంతరం పరిష్కార దిశగా నిక్కార్సైన వార్తలను ప్రచురిస్తూ ఇటు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండాలని కోరుకుంటూ అలాగే నవభూమి దినపత్రిక ఉన్నత శిఖరాలకు ఎదగాలనీ మనస్ఫూర్తిగా కోరారు. అలాగే నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు ముదిరాజ్, రావు సులోచన, నరసమ్మ, కృష్ణవేణి, రామ, రాణి, సైదా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మారు పేర్ల సమస్యను సింగరేణి యాజమాన్యం విజిలెన్స్ విచారణ పేరుతో నిర్లక్ష్యం తగదు

- ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న

**రామగిరి-నవభూమి:** మారుపేర్ల బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఆర్జీ-3 డివిజన్ లో పాదయాత్ర నిర్వహించి జిఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జిఎం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న మాట్లాడుతూ సింగరేణి లో విజిలెన్స్ డిపార్ట్మెంట్ అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారుతున్నాయని, విజిలెన్స్ కు వెళ్లిన కేసులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోక సంవత్సరాల తరబడి కార్మికులు మానసిక శోభ అనుభవిస్తున్నారని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ పారదర్శకంగా నిజాయితీగా జవాబుదారి తనంగా లేకపోవడం ఆక్షేపించాల్సిన విషయం. కార్మికుల వారసులు ఎలాంటి తప్పు చేయక పోయినప్పటికీ రికార్డులలో జరిగిన పొరపాట్లను ఆసరా చేసుకుని వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారని అన్నారు. కార్మికులు విజిలెన్స్ కు పోయిన ఎవరిని సంప్రదించాలో దిక్కుతోచని పరిస్థితి, జనరల్ మేనేజర్స్ ని అడిగిన పర్సనల్ డిపార్ట్మెంట్స్ అడిగిన వారికి సంబంధం లేదని, విజిలెన్స్ వాళ్ళకే అన్నీ తెలుసు వారిని కలవండని జవాబిస్తున్న పరిస్థితి అన్నారు. కార్మికులు కార్మిక సంఘాలు విజిలెన్స్ అధికారులను కలవడానికి ప్రయత్నించిన వారి నుండి సమాచారం సేకరించడానికి ప్రయత్నించిన

# ఎంపీ వద్దిరాజు కేసీఆర్ సోదరి స్వర్గీయ సకలమ్మకు ఘనంగా నివాళులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి–** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అక్క స్వర్గీయ చీటి సకలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఐదవ అక్క సకలమ్మ గత నెల 24వతేదీన మృతి చెందిన విషయం తెలిసిందే.ఆమె ద్వాదశ దినకర్మ కొంపెల్లి చంద్రారెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాలులో మంగళవారం జరిగింది.ఈ కార్యానికి ఎంపీ రవిచంద్ర హాజరై మొదట కేసీఆర్ గారిని కలిసి,ఆ తర్వాత సకలమ్మ చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఎంపీ రవిచంద్ర స్వర్గీయ సకలమ్మ కుమారులు నర్సింగరావు, ఉమేష్ రావు, వారి కుటుంబ సభ్యులు,బంధుమిత్రులను పరామర్శించి,ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర వెంట బీఆర్ఎస్ నాయకులు ఆర్వీ మహేందర్, గజ్జెల నగేష్,జెన్నాయికోడే జగన్మోహన్,కోతి కిశోర్,నరేందర్ తదితరులు ఉన్నారు.

# దుండిగల్‌లో 100/ శాతం ఆస్తి పన్ను వసూలు చేయాలి: కమిషనర్ వెంకటేశ్ నాయక్

## అండర్ అసేస్ మెంట్-అన్అసేస్ గుర్తించి ఆస్తి పన్ను విధించాలి

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా. ఎడిషనల్ కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈరోజు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్ నాయక్ రెవెన్యూ సెక్షన్ పైన రివ్యూ మీటింగ్ తీసుకున్నారు, ఈ సమావేశంలో ముఖ్యంగా 100% ఆస్తిపన్ను వసూలు చేయడం లక్ష్యంగా పనిచేయాలని, అదేవిధంగా అండర్ అసెస్ మెంట్ అన్ అసెస్ మెంట్ గుర్తించి వెంటనే ఆస్తి పన్ను విధించాలని, ప్రతిరోజు ఉదయం 8 గంటల వరకు టాక్స్ కలెక్షన్ ఫీల్డ్ లో ఉండాలని సూచించినారు, మున్సిపల్ ప్రజలకు ఆస్తి పన్ను యజమానుదారులందరూ సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడగలరని కమిషన్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ జి ప్రభాకర్, మున్సిపల్ మేనేజర్ లక్ష్మయ్య ,వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు





# కబ్జాలకు గురి కాకుండా చెరువులను పూర్తి స్థాయిలో సంరక్షిస్తాం

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలి
- ఎల్లమ్మ చెరువు చుట్టూ ఫెన్సింగ్ (కంచె) నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 04, (నవభూమి ప్రతినిధి) :** చెరువులు కలుషితం కాకుండా, కబ్జాలకు గురి కాకుండా చెరువులను పూర్తి స్థాయి లో సంరక్షిస్తామని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ చెరువు సుందరికరణ పనులలో భాగంగా చేపడుతున్న గుర్రపు డెక్క తొలగింపు పనులకు మంగళవారం స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ,అభివృద్ధి పనులు తుది దశలో ఉన్నాయన్నారు. ఎల్లమ్మ చెరువు సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందన్నారు. గుర్రపు డెక్క తొలగింపు పనులలో వేగం పెంచాలన్నారు. త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని, గుర్రపు డెక్క తొలగింపు ద్వారా దోమల బెడద తగ్గునన్నారు. గుర్రపు డెక్క మళ్ళీ రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గుర్రపు డెక్క తొలగింపు ద్వారా చెరువు కలుషితం కాకుండా, దోమల నిల్వ లేకుండా ఉంటుందన్నారు. చెరువు సుందరికరణ లో భాగంగా చెరువు కట్ట పటిష్టం పరిచేలా పునరుద్ధరణ, మురుగు నీరు చెరువు లో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ నిర్మాణం, అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతం, పునరుద్దరణ పనులు, వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామన్నారు. చెరువు సంరక్షణ లో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం, చెరువు యొక్క అలుగు నిర్మాణము, చెరువు సుందరికరణ పనులు చేపడుతున్నామన్నారు. చెరువు సుందరికరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ,కార్యకర్తలు, మహిళ నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# అన్ని వర్గాలకు అందుబాటులో కేంద్ర బడ్జెట్

- హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** కేంద్ర బడ్జెట్ 2025–2026 కేవలం లెక్కల పద్దు మాత్రమే కాదు, ఇది గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దర్శనీకత, స్వావలంబన, వృద్ధి శ్రేయస్సు తో కూడిన వికసిత్ భారత్ కు ఒక రూట్ మ్యాప్ అని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తెలిపారు. పేద మధ్య తరగతి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కుగాను హయత్ నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంగాన్ని శ్రీను ఆధ్వర్యంలో హయత్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ ఆర్థిక మంత్రివర్యులు నిర్మల సీతారామన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సంక్షేమం నుంచి మధ్యతరగతి ఉపశమనం వరకు, మహిళలు, యువతకు, సాధికారత, కల్పించడం నుంచి స్టార్ట్ ప్ లకు ప్రోత్సహించడం వరకు మౌలిక సదుపాయాల కల్పన నుండి పెట్టుబడుదారులను ప్రోత్సహించడం వరకు, ఈ బడ్జెట్ దేశంలోని ప్రతి ఒక్కరిని , వారి కలను ఆకారం చేసే దిశగా రూపొందించబడిందని, బడ్జెట్ లోనే కాకుండా బడ్జెట్ బయట కూడా సంక్షేమానికి పెద్దపీట వేయడం, పదేళ్లుగా అనేక కొత్త పథకాలను తీసుకొచ్చి నిధులు కేటాయింపులను పెంచుతూ , సామాన్య ప్రజల జీవన ప్రమాణలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందని, 2047 నాటికి దేశాన్ని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని వారు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు పారంద మహేష్ మహిళా అధ్యక్షురాలు పార్వతి ప్రధాన కార్యదర్శి గోవింద చారి నాయకులు వస్పరి వెంకటేష్ , జంజ్య నాయక్ గారు,సురేష్ శక్తి సింగ్ నర్సింహా గంగాని రాము బాలు, మొగులయ్య, సురేష్, శ్రీకాంత్, శ్రీధర్, జంగం ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణకు బడ్జెట్‌లో మొండి చూపినందుకు రేపటి నిరసన కార్యక్రమాలు చేద్దాం..ఎత్తున పాల్గొనాలి



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)**ప్రజా వ్యతిరేక బిజెపిపై పోరాటాన్ని కొనసాగిద్దాం రేపు నిరసన ర్యాలీలో పాల్గొనండి ఐ ఎన్ టి యు సి తెలంగాణ అధ్యక్షులు గుంజ శీను పిలుపు జీడిమెట్ల పారిశ్రామిక వాడలో నీ ఐ ఎన్ టి యు సి కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్రంలో బడ్జెట్లో గాడిద గుడ్డు ప్రతిపాదించిందని దీనికి నిరసనగా రేపు జరగబోయే జాతీయ వామపక్ష లౌకిక కార్మిక సంఘాల నిరస రేపు ఉదయం 9 గంటల కుర్రైతు బజార్ నుండి ఉషోదయ టవర్ వరకుర్యాలీనిర్వహించబడుతుందని ఈ ర్యాలీలో కార్మికులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు 8 మంది బీజేపీ పార్లమెంటు సభ్యులు ఉండి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న రాష్ట్రానికి గాడిద గుడ్డు బడ్జెట్ను కేటాయించడానికి కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని కేంద్రంలో బీజేపీ కార్మిక వ్యతిరేక విధానాలు చట్టాలను రద్దుచేసి కార్మికులపై పని భారాన్ని మోపుతున్న కేంద్రానికి బుద్ధి చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో కార్మికులందరికీ మేలు జరుగుతుందని అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో వామపక్ష పార్టీ నాయకులతో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ ఇన్చార్జి హనుమంత రెడ్డి ఐ ఎన్ టి యు సి కార్మికులు వామపక్ష పార్టీల కార్యకర్తలు పాల్గొంటారని కార్మికులందరూ జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కృష్ణ గౌడ్ జాతీయ ఆర్గనైజర్ నడిమింటి నాగరాజు భాస్కర్ ఐ ఎన్ టి యు సి మహిళా విభాగం జ్యోతి బి లలిత పరివిన సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం- కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి):** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే పలువురు ఆహ్వానాలను అందజేశారు..అనంతరం వారి ఆహ్వానాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ..ప్రజాపాలనలో మన ప్రభుత్వం దూసుకెళ్తుందాన్నారు.. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## హెూమంలో పాల్గొన్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** శ్రీశ్రీశ్రీ మాత యోగా అన్నపూర్ణేశ్వరి వార్షికోత్సవం సందర్భంగా హెూమంలో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,

## సిఎం కృతజ్ఞతలు

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** బీసీ రిజర్వేషన్ పెచ్చినందుకు సిఎం రివెంత్ రెడ్డకి పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ కు మంత్రి వర్గానికి అందరికీ నా తరుపున శుభాకాంక్షలు దుందిగల్ మున్సిపాలిటీ ఓబీసీ అధ్యక్షుడు కుమార్ యాదవ్



## రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి కుటుంబాన్ని

# పరామర్శించిన మైనంపల్లి హనుమంత్ రావు







**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శిభూపతిరెడ్డికుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీ రాయల్ పార్క్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి గత నాలుగు సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నారు కొద్ది రోజుల క్రితం తన వ్యక్తిగత కారణాలతో ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి అతని కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు..అనంతరం మైనంపల్లి హన్మంత్ రావు, కూన శ్రీశైలం గౌడ్, భూపతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణు గోపాల్ రెడ్డి మరణం చాలా బాధాకరమన్నారు..అతని మరణం వారి కుటుంబానికి తీరని లోటు అన్నారు..

ప్రభుత్వం తరుపున వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు..

ఈ సందర్భంగా కొంపల్లి మున్సిపాల్టి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్,బొంగురి కిషోర్ రెడ్డి, కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,గరిశే రాజు, రాజేష్ ఉప్పల, శివ కుమార్ గౌడ్, పూర్ణచందర్ రావు, శ్రీనివాస్ యాదవ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, సుదర్శన్ రెడ్డి గార్లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

# సమాన పనికి సమాన వేతన కల్పించాలి

■ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏసు రత్నం రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డిమాండ్




**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 04:(నవభూమి ప్రతినిధి)** మే డ్చెల్ జిల్లా మున్సిపల్ సంగం యూనియన్ అధ్యక్షులు హరినాథ్ రావు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమస్యల పైన కుత్బుల్లాపూర్ జంట సర్కిల్ పరిధిల లో ఈరోజు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ సంఘం యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేసు రత్నం పాల్గొని మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు చాలీచాలని జీతంతో బతికెళ్లదీస్తున్నారు వాళ్లు తెల్లవారుజామున 4 గంటలకు నిద్రలేచి ఇంటి పనులు చేసుకొని ఐదు గంటల వరకు విధులకు హాజరై రెండు గంటల వరకు విధులు నిర్వహించి రోడ్లను కాలనీలో ఉన్న రోడ్లను శుభ్రం చేస్తున్నప్పటికీ వారి జీవితాలలో మాత్రం శుభ్రం లేదు వాళ్లకు అందవలసిన వసతులు పనిముట్లు ఏవి అందించకుండా కాంట్రాక్టు ఏజెన్సీలు అధికారులు మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ విధులను నిర్వహించే విధంగా చేస్తున్నారు వారికి సౌకర్యాలు కల్పించకుండా వారికి కావలసిన చీపుర్లు బూట్లు, గ్లాఔజులు, సబ్బులు, నూనె వీటి అన్నిటితో కలిపి ఉండే కిట్టును ఇప్పటివరకు ఇవ్వకుండా వారిని గాలికి వదిలేస్తూ వారి సమస్యలను పరిష్కరించకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతూ గత ప్రభుత్వం పారిశుద్ధ కార్మికులను పర్మినెంట్ చేస్తామని మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచినప్పటికీ వీరిని ఏనాడు ప్రభుత్వాలు పట్టించుకోలేదు సరియైన పనికి సరియైన వేతనం ఇవ్వకుండా వారికి అందవలసిన వాటిని అందించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ఈ హీనంగా మున్సిపల్ కార్మికులను చూస్తున్నారు కరోనా సమయంలో రక్షక బటులతో డాక్టర్లతో కలిసి మున్సిపల్ కార్మికులు విధులు నిర్వహించారు అయినప్పటికీ వీరిని ఏ ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు గతంలో కెసిఆర్ మున్సిపల్ కార్మికులను మోసం చేశారని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పారిశుద్ధ కార్మికుల కాళ్లను కడగాలని అన్నారు అయినప్పటికీ పర్మినెంట్ చేయలేదు కాళ్లు కడిగితే కడుపు నిండుతుందా అని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నైనా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని చేసే అంతవరకు 26వేల జీతాన్ని ఇవ్వాలని యేసు రత్నం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ సంగం కార్యదర్శి శ్రీను జిల్లా గౌరవ అధ్యక్షులు చంద్ర పల్లి రాములు కార్యవర్గ సభ్యులు తిరుపతయ్య పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు





# ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 04, (నవభూమి ప్రతినిధి) :** ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ సభ్యులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఏ చిన్న సమస్య ఐన తన దృష్టికి గాని తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికి ఎల్లవేళాల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ శాతవాహన నగర్ కాలనీ కో అపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు చీఫ్ ప్యాటర్న్ రామ కోటేశ్వరరావు, మెంబర్లు బాబు రావు, యాదిరెడ్డి, రాజు, హన్మంత రావు తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో రథసప్తమి ఉత్సవాలు

### భారీగా తరలివచ్చిన భక్తులు

### భక్తుల సౌకర్యార్థం సౌకర్యాలు కల్పించిన ఆలయ కమిటీ ఈవో నరేందర్

**వికారాబాద్ ఫిబ్రవరి 4 నవభూమి జిల్లా ప్రతినిధి–** అంగరంగ వైభవంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు బ్రహ్మాండంగా నిర్వహించారు ఆలయ కమిటీ ఈవో నరేందర్ ఆలయ ధర్మకర్త పద్మనాభ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పల్లకి సేవలో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం ఏడు గంటలకు సూర్యప్రభ వాహనం 9 గంటలకు హనుమాన్ వాహనం 10 గంటలకు ముత్యాల పందిరి వాహనం 11 గంటలకు గరుడ వాహనం మూడు గంటలకు గజవాహనం నాలుగు గంటలకు సింహ వాహనం సాయంత్రం ఐదు గంటలకు చంద్రప్రభ వాహనం మంగళవారం స వాహనాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఈవో డి నరేందర్ ఆలయ ధర్మకర్త పద్మనాభం తీర్థప్రసాదాలు అందజేశారు శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు



### ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని

# క్యాన్సర్ అవగాహనా కార్యక్రమం ర్యాలీ

■ **తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో**

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, 2025–** తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఒక నాన్–గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఇల్లమ్మ మహిళా విశ్వవిద్యాలయం, కోటి, హైదరాబాద్ ప్రాంగణంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం 2025 సందర్భంగా క్యాన్సర్ అవగాహనా కార్యక్రమం ర్యాలీ ఘనంగా నిర్వహించబడింది. ఈ సంవత్సరం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ థీమ్ "యునైటెడ్ బై యూనిక్" గా నిర్ధారించబడింది. ఈ కార్యక్రమంలో క్యాన్సర్ వ్యాధి, దాని నివారణ, తక్షణ గుర్తింపు, మరియు చికిత్స విధానాలపై అవగాహన పెంపొందించడం ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడింది. అలాగే క్యాన్సర్ పరిశోధన మరియు వైద్యంలో విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యులకు "2025 ఉత్తమ ఆంకాలజిస్టు అవార్డులు" అందజేయబడ్డాయి.

**ప్రసిద్ధ అతిథులు అవార్డు గ్రహీతలు**

ఈ కార్యక్రమంలో గౌరవనీయ అతిథులుగా హాజరైన వారు:

ప్రధాన అతిథి: ప్రొఫెసర్ సూర్య ధనంజయ్, గౌరవనీయ వైస్ చాన్స్‌లర్, వీరనారి చాకలి ఇల్లమ్మ మహిళా విశ్వవిద్యాలయం.

ప్రత్యేక అతిథి: డా. లయన్. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త మరియు జాతీయ సలహాదారు, పర్యావరణ పరిరక్షణ మరియు అభివృద్ధి మండలి2025 ఉత్తమ ఆంకాలజిస్టు అవార్డులు అందుకున్న వైద్యులు:

ప్రొఫెసర్ డా. గీతా నాగసారీ, అసోసియేట్ క్లినికల్ సీనియర్ కన్సల్టెంట్. ప్రొఫెసర్ డా. బి. ఉమాకాంత్ గౌడ్ ప్రొఫెసర్ డా. జి. జోసఫ్ బెంజమిన్ డా. ఎం. రాజనారాయణ ముదిరాజ్, అధ్యక్షులు, .

**డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్యోపన్యాసం**

ఈ సందర్భంగా డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి "క్యాన్సర్ అంటే ఏమిటి? దాన్ని ఎలా నివారించాలి?" అనే అంశంపై సుదీర్ఘ ప్రసంగం చేశారు. క్యాన్సర్ యొక్క కారణాలు, లక్షణాలు, నిర్ధారణ పద్ధతులు, మరియు నివారణ మార్గాలు గురించి విద్యార్థులకు వివరిస్తూ, వారిలో ఆరోగ్యపరమైన అవగాహన పెంచేలా మార్గనిర్దేశం చేశారు.

**భవిష్యత్తు తరాల కోసం క్యాన్సర్ పై అవగాహన**

క్యాన్సర్ అనేది ప్రస్తుత కాలంలో అత్యంత ప్రమాదకరమైన వ్యాధిగా మారింది. ఇది కణజాలాల్లో అనియంత్రితంగా పెరుగుదల చెంది, ఇతర శరీర భాగాలకు వ్యాపించే ప్రమాదం కలిగిన వ్యాధి. ప్రపంచవ్యాప్తంగా 100 కి పైగా రకాల క్యాన్సర్లు గుర్తించబడ్డాయి. అందులో ముఖ్యంగా స్తన క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, మరియు మౌఖిక క్యాన్సర్ ఎక్కువగా నమోదవుతున్నాయి.

**క్యాన్సర్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు**

1. ఆరోగ్యకరమైన ఆహారం జీవనశైలి పండ్లు, కూరగాయలు, పూర్తి ధాన్యాలు, మరియు ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ప్రాసెస్డ్ ఫుడ్, అధిక చక్కెర, మరియు ఎర్ర మాంసాన్ని తగ్గించడం అవసరం.
2. నిత్యం వ్యాయామం చేయాలి రోజుకు కనీసం 30 నిమిషాల వ్యాయామం ఆరోగ్యాన్ని కాపాడుతుంది.
3. ధూమపానం మద్యం మానుకోవాలి పొగతాగడం, మద్యం సేవించడం క్యాన్సర్ వచ్చే అవకాశాన్ని ఎక్కువగా పెంచుతుంది.
4. ఆరోగ్య పరీక్షలు నిరంతరం చేయించుకోవాలి మ్యామోగ్రామ్, పాప్ స్మియర్, మరియు కాలోనోస్కోపి వంటి పరీక్షలు క్యాన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తించడంలో సహాయపడతాయి.
5. లసికాలు తీసుకోవాలి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది, అలాగే హెపటైటిస్ వ్యాక్సిన్ కాలేయ క్యాన్సర్ ను నివారించగలదు.
6. పర్యావరణాన్ని కాపాడుకోవాలి కాలుష్యం, రసాయనాలు, మరియు కిరణాల ప్రభావం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే హరితపరిశుభ్రతను పాటించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, మరియు మురికినీటి మలినాలను నియంత్రించడం అత్యవసరం.

**క్యాన్సర్ పర్యావరణం ఒక పెరుగుతున్న ప్రమాదం**

ప్రస్తుత కాలంలో పర్యావరణ కాలుష్యం కూడా క్యాన్సర్ వ్యాప్తికి కారణమవుతోంది. దానికి ముఖ్య కారణాలు:

వాయు కాలుష్యం పరిశ్రమల నుండి వెలువడే విష వాయువులు ఊపిరితిత్తుల క్యాన్సర్ కి దారితీస్తాయి.

రసాయనాల వాడకం వ్యవసాయంలో అధికంగా ఉపయోగించే పెస్టిసైడ్స్, ఫర్టిలైజర్స్, మరియు ప్లాస్టిక్ వ్యర్థాలు నీటిని కలుషితం చేసి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి.

రేడియేషన్ %ఞ% ఎలక్ట్రానిక్ వ్యర్థాలు మొబైల్ టవర్లు, ఎలక్ట్రానిక్ పరికరాల వల్ల వచ్చే వికిరణాలు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి.

ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలి

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు హాజరైన ప్రజలు క్యాన్సర్ నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, మరియు సమాజంలో క్యాన్సర్ పై అవగాహన పెంచాలని ప్రతిజ్ఞ చేశారు. తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ప్రజలకు ఆరోగ్యపరమైన అవగాహన కల్పించడమే లక్ష్యంగా కొనసాగుతూ, భవిష్యత్తు తరాలకు క్యాన్సర్–రహిత సమాజం అందించేందుకు కృషి చేస్తుంది.














# సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే- 2024 నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే) నిర్వహించాలనే ముఖ్య ఉద్దేశంతో మంత్రి మండలి ఫిబ్రవరి 4, 2024 నా తీసుకున్న నిర్ణయం ప్రకారం తెలంగాణ శాసనసభ ఫిబ్రవరి 16, 2024న క్రింది విధంగా తీర్మానించింది: "వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల మిగతా బలహీన వర్గాలకు చెందిన ప్రజల అభ్యున్నతి నిమిత్తం వివిధ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించి అమలుపరచేలా తెలంగాణ మంత్రివర్గం 04.02.2024 తేదీన చేసిన సిఫారసు మేరకు తెలంగాణ రాష్ట్రమంతటా (సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ, కుల సర్వే (కుల గణన)) ఒక సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది" ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలించిన తర్వాత, రాష్ట్రంలోని వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తరగతుల ప్రజలు, రాష్ట్రంలోని ఇతర బలహీనవర్గాల స్థితిగతులను మెరుగు పర్చడానికి వివిధ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ అవకాశాల కోసం ప్రణాళికను రూపొందించి, అమలు పరచడం కోసం తెలంగాణ రాష్ట్రమంతటా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే చేపట్టడం కోసం 10-10-2024 తేదీన జి.ఓ.ఎం.ఎస్.నెం. 18ను జారీ చేసింది. ప్రభుత్వం 19.10.2024 ? 122/క్యాబినెట్/%ూ%2/2024 2 ద్వారా సామాజిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ కుల సర్వే నిర్వహణను పర్యవేక్షించేందుకు గౌరవ నీటి పారుదల మరియు సీఏడీబీ ఆహార మరియు పౌర సరఫరాల మంత్రివర్యులు శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసింది. సర్వే నిర్వహించేందుకు ప్రణాళికా శాఖ నోడల్ విభాగంగా నియమించబడింది. సర్వే విధి విధానాలను అవగాహన చేసుకునేందుకు ఉత్తమ విధానాలను అవగాహన చేసుకునేందుకు ఇతర రాష్ట్రాలైన కర్నాటక మరియు బీహార్ లలో జరిగిన వివిధ సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేయడం జరిగింది. ఈ అధ్యయన ఫలితాలను ప్రస్తుత సర్వే విధాన రూపకల్పనలో అనుసంధాన పరచడం జరిగింది. వివిధ ప్రజా సంఘాలు, సామాజికవేత్తలు, మేధావులు, ఇతర స్టేక్ హోల్డరుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకొని ఈ క్రింది సర్వే షెడ్యూల్ లను రూపొందించడం జరిగింది.

హౌస్లిస్టింగ్ షెడ్యూల్ సర్వే షెడ్యూల్
ఎన్యుమరేటర్లకు మార్గదర్శకాలు

**2. సర్వేలో సేకరించిన సమాచార రకాలు**

సర్వే ఫారంలో మొత్తం 57 ప్రశ్నలు ఉండగా, అదనపు ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 ఫీల్డ్స్ లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించబడింది.

**3. సర్వే విధానం ప్రణాళిక:**

రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యుమరేషన్ బ్లాకుగా విభజించబడింది. తద్వారా 94,261 ఎన్యుమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేయడం జరిగింది.

ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ కి ఒక ఎన్యుమరేటర్ ను మరియు ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లను పర్యవేక్షించడానికి ఒక సూపర్వైజర్ ని నియమించడం జరిగింది. తద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 1,03,889 ఎన్యుమరేటర్లు మరియు సూపరవైజర్లను నియమించడం జరిగింది.

**4. క్షేత్ర స్థాయిలో సర్వే**

సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ కుల సర్వే 2024 నవంబర్ 6న హౌస్-లిస్టింగ్ తో ప్రారంభమైంది.

మొదటి దశలో, హౌస్-లిస్టింగ్ 6 నవంబర్ నుండి 8 నవంబర్ 2024 వరకు 3 రోజుల పాటు నిర్వహించబడింది. అసలైన సర్వే 9 నవంబర్ 2024 నుండి, గౌరవ తెలంగాణ గవర్నర్ తో ప్రారంభమైంది.

రాష్ట్రంలో సర్వే 06.11.2024 న ప్రారంభమై 25.12.2024 న పూర్తయింది (50 రోజులు). సర్వే ముగిసే సమయానికి, మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య గ్రామీణ ప్రాంతం లో - 66,99,602 నగర ప్రాంతం లో - 45,15,532. కాగా, మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య 1,12,15,134. హౌస్-లిస్టింగ్ చేసిన మొత్తం 1,15,71,457 కుటుంబాలకు గాను 1,12,15,134 గా ఉంది. సర్వే కవరేజ్ ను 96.9% గా సూచిస్తుంది

ఇతర కారణాల వల్ల సర్వే చేయని కుటుంబాల మొత్తం సంఖ్య 3,56,323. ఎక్కువగా సర్వే చేయని కుటుంబాలు జిహెచ్ఎంసి ఇతర నగర ప్రాంతాల్లో ఉన్నాయి.

**5. డేటా ఎంట్రీ**

రాష్ట్రంలో డేటా ఎంట్రీ 20.11.2024న ప్రారంభమై 25.12.2024న పూర్తయింది. డేటా ఎంట్రీ పూర్తి చేయడానికి మొత్తం 36 రోజులు పట్టింది. 2024 ఫిబ్రవరి 4న మంత్రి మండలి తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా సర్వే అన్ని అంశాల్లో ఒక సంవత్సరం లోపున విజయ వంతంగా పూర్తి చేయబడింది. ఇది సమర్థవంతమైన అమలు సకాలంలో లక్ష్యాల సాధనను ప్రతిబింబిస్తుంది.

**6. సర్వే నుండి లభించిన డేటా ఫలితాలు**

ఈ క్రింది సర్వే డేటా ఫలితాలు పూర్తిగా తెలంగాణ నివాసితులు ఎన్యుమరేటర్లకు స్వచ్ఛందంగా చెప్పిన సమాచారంపై ఆధారపడ్డాయి: ఈ సర్వేలో నమోదైన కుటుంబాల ఆధారంగా రాష్ట్రంలో 3,54,77,554 మందిని సర్వే చేయడం జరిగింది. ఈ మొత్తం లో సామాజిక వర్గాల వారీగా సంఖ్య ఈ క్రింది విధంగా ఉంది. %ాజ% లో 61,84,319 మంది ఉండగా ఇది మొత్తం లో 17.43 శాతం గా ఉంది. లో 37,05,929 ఉండగా ఇది మొత్తం లో 10.45 శాతం. %దీజ% (ముస్లిం మైనారిటీ మినహా) లో 1,64,09,179 ఉండగా ఇది మొత్తం లో 46.25 శాతం గా ఉంది. ముస్లిం మైనారిటీల లో మొత్తం 44,57,012 ఉండగా ఇది మొత్తం లో 12.56 శాతం గా ఉంది. ముస్లిం మైనారిటీ లో లు 35,76,588 ఉండగా, ఇది మొత్తం లో 10.08 శాతం గా ఉంది. ముస్లీం మైనారిటీ లో %ాజ% లు 8,80,424 ఉండగా ఇది మొత్తం లో 2.48 శాతం గా ఉంది. లో 56,01,539 మంది ఉండగా ఇది మొత్తం లో 15.79 శాతం గా ఉంది. లలో ముస్లీం మైనారిటీ లు 8,80,424, ఇది మొత్తం లో 2.48 శాతం గా ఉంది. ముస్లిం మైనారిటీ మినహా %ాజ% లు 47,21,115 ఉండగా ఇది మొత్తం లో 13.31 శాతం గా ఉంది.

**7. ముగింపు-** ఈ సర్వే ద్వారా సేకరించిన డేటాను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాలను రూపకల్పన చేయడానికి ప్రభుత్వం ఉపయోగిస్తుంది. ఈ చర్య సమానతా వృద్ధి పట్ల ప్రభుత్వ నిబద్ధతను మరియు తెలంగాణ ప్రజల విభిన్న అవసరాలను తీర్చే పద్ధతిని ప్రతిబింబిస్తుంది. ఇది డేటా ఆధారిత, సమగ్రత మరియు పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని సూచిస్తుంది.

# రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గ పరిణామం

- అధ్యాపకుడు డా.రాజేష్ ఖన్నా
- యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ లో రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటుకు ఉత్తర్వులు జారీ పట్ల హర్షం వ్యక్తం
- విద్యార్థులకు ఇంటర్న్‌షిప్, ప్లేస్మెంట్ అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చు
- పరిశోధనకు సంబంధించిన ఆసక్తిని కనపరిచేందుకు అవకాశం ఉంది
- దిద్దుబాటు చర్యలు చేపట్టే దిశగా విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నారు
- టెక్నాలజీ కళాశాలల్లో పరిశోధనకు సంబంధించిన సెంటర్ ఉండాలా ఆలోచన చేయాలి



**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 01, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, సైన్స్ అండ్ టెక్నాలజీ లో ప్రత్యేకంగా రీసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఏర్పాటు చేస్తూ కాలేజీ ప్రిన్సిపాల్ ఉత్తర్వులు జారీచేయడం మంచి ఆహ్వానించదగ్గ పరిణామమని వర్సిటీ అధ్యాపకుడు డా.రాజేష్ ఖన్నా అన్నారు. ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో వివరాలను వెల్లడించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా గైడెన్స్ ప్రకారం ప్రతి పేరు మోసిన, అటానమస్ ఇంజనీరింగ్, టెక్నాలజీ కళాశాలల్లో పరిశోధన కు సంబంధించిన సెంటర్ ఉండాలని డా.రాజేష్ ఖన్నా పేర్కొన్నారు. అన్ని యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు టెక్నికల్ ఇన్స్టిట్యూషన్స్ కి లేఖలు రాసి, దానికి సంబంధించిన చర్యలు త్వరితగతిన చేపట్టాలని సూచించారు. యూనివర్సిటీల్లో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యం లేదన్నారు. దీంతో సీనియర్ ఆచార్యులు, రీసెర్చ్ స్కాలర్స్, పరిశోధక విద్యార్థులు, మిగితా బ్యాచిలర్స్, మాస్టర్స్ విద్యార్థుల పరిశోధనకు సంబంధించిన అంశాల మీద పూర్తి స్థాయి మార్గ నిర్దేశం చేసే సెంటర్లు లేకుండా పోయాయన్నారు. దానివల్ల ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీలతో ప్రభుత్వ యూనివర్సిటీలు, ప్రభుత్వ కాలేజీలు పోటీ పడలేక పోతున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయి మంత్రిత్వ శాఖల నుండి, ఇతర ప్రయివేటు పరిశోధక సంస్థలు, ఫండింగ్ ఏజెన్సీల నుండి ప్రాజెక్టులు రావడం లేదు. ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ లేకపోవడం దానితో మెరిట్ విద్యార్థులు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల వైపు చూడక పోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయన్నారు. ఒకప్పుడు వెలుగు వెలిగిన కాలేజీలు ఇపుడు వాటి ప్రతిష్ట మసక బారుతున్నాయి. ఈ క్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జీ.వి.నరసింహ రెడ్డి ఒక అడుగు ముందుకు వేశారన్నారు. దిద్దుబాటు చర్యలు చేపట్టే దిశగా ఫ్యాకల్టీ తో పాటు పరిశోధక విద్యార్థులకు, మిగతా బ్యాచిలర్, మాస్టర్స్ విద్యార్థులకు.. ఇంజనీరింగ్, టెక్నాలజీలో పరిశోధన, డెవలప్ మెంట్ ప్రోత్సహించడం లో భాగంగా డా. జీ.వి.నరసింహ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల డా.రాజేష్ ఖన్నా హర్షం వ్యక్తం చేశారు. జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ హైదరాబాద్ పరిధిలోని పలు ప్రైవేట్, అఫిలియేటెడ్, అటానమస్ కాలేజీలకు ఆర్ అండ్ డీ సెంటర్లకు ఎన్నో ఏళ్ల నుండి అనుమతులు ఇస్తున్న యూనివర్సిటీ అధికారులు, సొంత కళాశాలలో పరిశోధన, డెవలప్మెంట్ గురించిన ప్రత్యేక సెంటర్ గురించి ఆలోచన చేయలేక పోతున్నారన్నారు. ఇప్పటికైనా అనేక రకాల ఫ్యాకల్టీ, పరిశోధక విద్యార్థుల నుండి వచ్చిన విజ్ఞప్తులు, వినతులు, డిమాండ్స్ మేరకు పరిశోధన సెంటర్ ఏర్పాటుకు వెంటనే ప్రిన్సిపాల్ నరసింహ రెడ్డి తీసుకున్న నిర్ణయానికి యూనివర్సిటీ నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. అలాగే పరిశోధనలో ప్రత్యేక ప్రతిభ కనబరుస్తున్న యూనివర్సిటీ రిజిస్ట్రార్ విభాగమైన నానో టెక్నాలజీకి సంబంధించిన, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.శిల్పా చక్ర ని సెంటర్ కో ఆర్డినేటర్ గా నియమించడం ఒక మంచి పరిణామమని ఈ సందర్భంగా కొనియాడారు. ప్రిన్సిపాల్ ఇచ్చిన ఉత్తర్వుల్లో స్పష్టం గా కాలేజీ స్థాయిలో ఆర్ %డ% డీ సెంటర్ యొక్క ఆవశ్యకత, దాని లక్ష్యాలు, ఉద్దేశ్యాలు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ఈ సెంటర్ ఇంటర్ డిస్సిప్లినరీ మరియు మల్టీ డిసిప్లినరీ విభాగాల్లో అటు ఫ్యాకల్టీ ని, ఇటు పరిశోధక విద్యార్థులను ఎలా భాగం చేయాలనేది, వాళ్లలో పరిశోధన కు సంబంధించిన ఆసక్తి ని కనపరిచేందుకు అవకాశం ఉందన్నారు. వివిధ రకాల ప్రభుత్వ, ప్రయివేట్ గ్రాంటింగ్, ఫండింగ్ ఏజెన్సీల నుండి పెద్ద ఎత్తున రీసెర్చ్ ప్రాజెక్టులను పొందడంలో మెంటరింగ్ చేయడం, పెద్ద సంఖ్యలో పేటెంట్లు పొందేలా ప్రోత్సహించేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు నిలయమైన హైదరాబాద్ లాంటి నగరంలో ఇండస్ట్రీలతో కలిసి పరిశోధనలను పరుగులెత్తించడం, విద్యార్థులకు ఇంటర్న్షిప్, ప్లేస్మెంట్ అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. దేని ద్వారా రీసెర్చ్ ఫెలోషిప్స్ ని పొందేలా విద్యార్థులను గైడ్ చేయడం, ప్రముఖ నేషనల్, ఇంటర్నేషనల్ జర్నల్స్, కాన్ఫరెన్సుల్లో క్వాలిటీ పరిశోధన పత్రాలను ప్రచురించేలా చేయాలని ఆయన కోరారు. రియల్ టైం రీసెర్చ్ ని ప్రోత్సహిస్తూ, ప్రొటోటైప్ మోడల్స్ ని అభివృద్ధి చేయాలన్నారు. గో టూ మార్కెట్, ల్యాబ్ టూ మార్కెట్ వంటి కాన్సెప్టులతో, పలురకాల ఇంక్యుబేషన్ సంస్థలతో కలిసి పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఆధునిక సమాజపు అవసరాలను తీర్చే కొత్త కొత్త ఉత్పత్తులకు, అంకురార్పణ చేసే స్టార్టప్ కల్చర్ ని ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో నెలకొల్పాలన్నారు. తద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాల అమలులో భాగం అయ్యేవిధంగా కన్సల్టెన్సీ సేవలను అందించాలి. పలు రకాల ఐఐటీ, ఎన్ఐటీ, పరిశోధనా సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, వాళ్లతో కలిసి పని చేస్తూ కొత్త రకమైన కోర్సులను ప్రవేశపెట్టాలన్నారు. ఎన్ఈపీ -2020 సూచించిన బెస్ట్ కమ్ బెస్ట్ విద్యా విధానాన్ని అమలుపర్చడం, ఏమర్జింగ్ ఏరియాస్ లో వస్తున్న మార్పులకు అనుగుణంగా రీసెర్చ్ ని ప్రోత్సాహించడం చేయాలి. కేవలం పాఠాలకు మాత్రమే పరిమితం కాకుండా పరిశోధనే ప్రాధాన్యంగా గుర్తిస్తూ ముందుకెళ్ళే అంశాలను పొందుపరచడం నిజంగా ఒక గొప్ప ముందడుగు వేయడం లాంటిది అన్నారు. విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకున్నందుకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. బాలకిష్టా రెడ్డి కి, రిజిస్ట్రార్ ప్రొ. వెంకటేశ్వర రావు కి, రెక్టార్ ప్రొ. విజయ్ కుమార్ రెడ్డి కి, ఆర్ %డ% డి డైరెక్టర్ ప్రొ. కామాక్షి ప్రసాద్ లతో పాటు ఈ విషయంలో చొరవ తీసుకుని సెంటర్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రిన్సిపాల్ ప్రొ. నర్సింహా రెడ్డి కి, ఫ్యాకల్టీ, పరిశోధక విద్యార్థులు, ఇతర విద్యార్థులందరి తరఫున అభినందనలు, కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామన్నారు. ఈ సెంటర్ ద్వారా గొప్ప గొప్ప పరిశోధనలు చేస్తూ, కాలేజీతో పాటు విద్యా, పరిశోధన రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టాలని డా.రాజేష్ ఖన్నా కోరారు. అలాగే రాబోయే రోజుల్లో మిగితా అనుబంధ కళాశాల్లో కూడా రీసెర్చ్ సెంటర్ల ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని సూచించారు.